# ముద్గలోపనిషత్తు

– బ్రహ్మశ్రీ మంగిపూడి వేంకట శాస్త్రి

**ఉపోద్ఘాతము :**

ముద్గలోపనిషత్ అనునది ఋగ్వేదసామాన్య ఉపనిషత్. విరాట్పురుషుణ్ణితెలిపే పురుషసూక్త్యర్థము ఇందులో మొదట్లో సూక్ష్మముగా తరువాత స్థూలంగా తెలుపబడినది. విరాట్పురుష వర్ణనములో నాలుగువర్ణముల యొక్క ఆవశ్యకతా, అట్లే సమస్తప్రాణికోటియొక్క ఆవిర్భావం, పుట్టుకే లేని పరమేశ్వరుడు అనేక రూపాలతో అనేక నామాలతో అన్నిలోకాలయందు వ్యాపించుట మొదలగు విషయాలు ఈ ఉపనిషత్లో తెలియజేయడం జరిగినది. ఈ ఉపనిషత్పారాయణద్వారా చిత్తశుద్ధిపొంది జ్ఞనము పొందవచ్చు. అనంతరం యథాశక్తి అనువాదం పురుషసూక్తముయొక్క అర్థమును, దానిలోగల ఉపాసనను తెలుపునదియే ఈ ముద్గలోపనిషత్. ముందు సూక్ష్మముగా తరువాత విస్తరంగా కూడా ఇందులో చెప్పబడినది. అటుపిమ్మట పురుష సూక్తముయొక్క అర్థమును సంగ్రహముగా చెప్పబడుతున్నది. సహస్రశీర్షా అనే మంత్రములో సహస్రము అంటే అనంతము అని అర్థము. అనేక కళ్ళు, అనేక శిరస్సులు కలవాడు. అంటే, అన్నిరూపాలు తానే అయి ఉన్నాడు అని అర్థము. అన్నిచోట్లా ఉన్నాడు అని తాత్పర్యము. విష్ణువు అంటారు అందుకే ఆయనను. ఇప్పుడు అన్నికాలాలలో ఉన్నాడు అని చెపుతున్నాడు. నిన్న ఉన్నా, నేడు ఉన్నాడు. ఎప్పటికీ ఉంటాడు. అందుకే ఆయన అమృతతత్వమునకు ప్రభువు. **“ఏతావాన్”** అనే మంత్రములో ఆయన మహిమను వర్ణిస్తున్నారు. మోక్షమును కూడా ఇవ్వగల మహిమకలవాడు అనే ఆ విశేషము అనితరసాధ్యము కదా! **“మోక్షమిచ్ఛేజ్జనార్దనాత్”** అని అంటారు. **“తస్మాత్”** అనే మంత్రములో పాదనారాయణుడి నుండి ప్రకృతి మరియు పురుషుల యొక్క ఉత్పత్తి తెలియజేయబడినది. **“యత్పురుషేణ”** అనే మంత్రములో సృష్టియొక్క యజ్ఞము చక్కగా స్తుతింపబడినది. **“సప్తాస్యాసన్”** అనే

మంత్రములో సమిధలను చక్కగా పొగడడం జరిగింది. **"తంయజ్ఞం"** అనే మంత్రములో మోక్షమునుగూర్చి స్తుతించడం జరిగింది. **"వేదాహం"** అనే మంత్రాలతో హరియొక్క వైభవకథనం జరిగింది. **"యజ్ఞేన"** అనే మంత్రముతో ఉపసంహారము, సృష్టియొక్క మోక్షము కూడా వివరించడమైనది. పురుషసూక్తముయొక్క వైభవం ఇప్పుడు విస్తరముగా తెలియజేయబడినది. ఈ ముద్గలోపనిషత్లో వాసుదేవుడు ఇంద్రునికొరకు భగవద్జ్ఞానమున ఉపదేశించగా మళ్ళీ ఇంద్రుడు సూక్ష్మముగా ఉపదేశించమని కోరగా పరమరహస్యమైన పురుషసూక్తర్థమును రెండుఖండలుగా ఉపదేశించెను.

ఇప్పటిదాకా మొదటిమంత్రము నుండి చివరిమంత్రము వరకు పురుష సూక్తములో చెప్పబడిన పురుషుడు నామరూపములకు తెలియబడువాడు కాదు. సర్వజీవులయొక్క కష్టములను ఆపదలను తొలగించుటలో ఉత్సాహము కలవాడై అనేక కలావతారములను ధరించి ఉన్నవాడైనప్పటికీ చూడడము చేతనే మోక్షమును ఇచ్చు వేషమును తీసుకున్నాడు. ఆ వేషముతో భూమి మొదలైన అన్ని లోకములను వ్యాపించెను. పురుషుడైన ఆ నారాయణుడు, భూతభవిష్యత్వర్తమానకాలాలు అయి ఉన్నాడు. గొప్పమహిమ కలిగి ఉన్నాడు. అట్టి ఆ స్వామి తనను నాలుగు భాగములుగా చేసి మూడుభాగములతో ఆకాశం అంతా వ్యాపించి ఉన్నాడు. నాలుగవదైన భాగముతో అనిరుద్ధనారాయణుడు అనే పేరుతో ఉన్నాడు. ఆ పాదనారాయణుడు జగత్తును సృష్టిచేయుటకు ప్రకృతిని పుట్టించెను. పూర్ణకాముడైన ఆ పాదనారాయణుడు సృష్టి చేయాలి అనే ఇచ్ఛలేనివాడు. ప్రకృతియే సృష్టిని చేయుచున్నది అని ఇంద్రుడికి ఈ విధంగా ఉపదేశించాడు వాసుదేవుడు.

ఇప్పుడు బ్రహ్మదేవునికి సృష్టివిశేషాలు చెపుతున్నాడు. "ఓ బ్రహ్మదేవ! నా యొక్క ఇంద్రియములను యాజకులనుగా భావించి పంచకోశభూతమైన కళేబరమును హవిస్సుగా ధ్యానించి నన్ను హవిర్భోక్తగా భావించి నాకొరకు మానసికయాగమును

చేయుము. పుట్టనివాడైనప్పటికి నా గురించి అనేకవిధములుగా అనుకుంటున్నారు. అగ్నిని అని యజుర్వేదపాఠకులు యజ్ఞములతో నన్ను ఆరాధిస్తున్నారు. ఛందోగులు అయిన సామవేదులు గానమే నేను అని ఉపాసిస్తున్నారు. ఊర్గ్ అనే పేరుతో దేవతలు, రయి అనే పేరుతో మనుష్యులు, మాయా అనే పేరుతో అసురులు నన్ను ఉపాసిస్తున్నారు. ఎలా ఉపాసిస్తే అట్టి ఫలితాలను ఇస్తున్నాను. పరబ్రహ్మను అని నిన్ను ఉపాసిస్తే ఉపాసకుడిని కూడా అట్టి బ్రహ్మస్థితికి తీసుకువస్తున్నాను అని బ్రహ్మగారికి ఉపదేశించెను. అటు పిమ్మట ఈ ఉపనిషత్పారాయణఫలమును చెప్తున్నాడు. ఎవరు పారాయణచేస్తారో వారు, అన్ని రోగములనుండి విడువబడుతారు. బంగారం దొంగతనం చేసిన పాపము పోతుంది. తినకూడనివి తిన్న పాపము పోతుంది. పరస్త్రీగమనపాపం నివారణ అవుతుంది. అన్ని పాపములు పోతాయి అని చెప్పి నిషేధము కూడా చెపుతున్నాడు. అసంతుష్టికలవానికి ఈ ఉపనిషత్ ఉపదేశించరాదు. వేదముయందు అవిశ్వాసికి కూడా ఈ ఉపనిషత్ చెప్పరాదు అని చెప్పెను. ఇంతటితో ముద్గలోపనిషత్తు ముగిసింది.

స్వస్తి

# ముద్గలోపనిషత్

శ్లో. శ్రీమత్పురుషసూక్తార్థం పూర్ణానందకలేవరం ।
పురుషోత్తమవిఖ్యాతం పూర్ణం బ్రహ్మ భవామ్యహం ॥

ఓం వాఙ్ మే మనసీతి ప్రతిష్ఠితా
మనో మే వాచి ప్రతిష్ఠితమావిరావీర్మ ఏధి ॥
వేదస్య మ ఆణీస్థః । శ్రుతం మే మా ప్రహాసీరనేనాధీతే
నాహోరాత్రాన్సందధామ్యృతం వదిష్యామి సత్యం వదిష్యామి ॥
తన్మామవతు తద్వక్తారమవతు అవతు మామవతు వక్తారమవతు వక్తారం ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ ముద్గలోపనిషత్ ప్రారంభః**

ఓం పురుషసూక్తార్థనిర్ణయం వ్యాఖ్యాస్యామః
పురుషసంహితాయాం పురుషసూక్తార్థః సంగ్రహేణ ప్రోచ్యతే ।
సహస్రశీర్షేత్యత్ర సశబ్దోఽనంతవాచకః
అనంతయోజనం ప్రాహ దశాంగులవచస్తథా ॥ ॥ 1 ॥

తస్య ప్రథమయా విష్ణోర్దేశతో వ్యాప్తిరీరితా ।
ద్వితీయయా చాస్య విష్ణోః కాలతో వ్యాప్తిరుచ్యతే న ॥ ॥ 2 ॥

విష్ణోర్మోక్షప్రదత్వం చ కథితం తు తృతీయయా ।
ఏతావానితి మంత్రేణ వైభవం కథితం హరేః ॥ ॥ 3 ॥

ఏతేనైవ చ మంత్రేణ చతుర్వ్యూహో విభాషితః ।
త్రిపాదిత్యనయా ప్రోక్తమనిరుద్ధస్య వైభవం ॥ ॥ 4 ॥

తస్మాద్విరాడిత్యనయా పాదనారాయణాద్ధరేః ।
ప్రకృతేః పురుషస్యాపి సముత్పత్తిః ప్రదర్శితా ॥ ॥ 5 ॥

యత్పురుషేణేత్యనయా సృష్టియజ్ఞః సమీరితః ।
సప్తాస్యాసన్పరిధయః సమిధశ్చ సమీరితాః ॥ ॥ 6 ॥

తం యజ్ఞమితి మంత్రేణ సృష్టియజ్ఞః సమీరితః ।
అనేనైవ చ మంత్రేణ మోక్షశ్చ సముదీరితః ॥ ॥ 7 ॥

తస్మాదితి చ మంత్రేణ జగత్ సృష్టిః సమీరితా ।
వేదాహమితి మంత్రాభ్యాం వైభవం కథితం హరేః ॥ ॥ 8 ॥

యజ్ఞేనేత్యుపసంహారః సృష్టేర్మోక్షస్య చేరితః ।
య ఏవమేతజ్జానాతి స హి ముక్తో భవేదితి ॥ ॥ 9 ॥

**అథ తథా ముద్గలోపనిషది పురుషసూక్తస్య వైభవం**

విస్తరేణ ప్రతిపాదితం । వాసుదేవ ఇంద్రాయ భగవత్ జ్ఞానముపదిశ్య పునరపి సూక్ష్మశ్రవణాయ ప్రణతాయేంద్రాయ పరమరహస్యభూతం పురుషసూక్తాభ్యాం ఖండద్వయాభ్యాముపాదిశత్ ।
ద్వౌ ఖండావుచ్యేతే । యోఽయ ముక్తః స పురుషో నామరూపజ్ఞానాగోచరం సంసారిణామతిదుర్ జ్ఞేయం విషయం విహాయ క్లేశాదిభిః సంక్లిష్టదేవాది జిహీర్షయా సహస్రకలావయవకల్యాణం దృష్టమాత్రేణ మోక్షదం వేషమాదదే । తేన వేషేణ భూమ్యాదిలోకం వ్యాప్యానంత యోజన మత్యతిష్ఠత్ । పురుషో నారాయణో భూతం భవ్యం

భవిష్యచ్చాసీత్ । స చ సర్వస్మాన్మహిమ్నో జ్యాయాన్ ।
తస్మాన్న కోఽపి జ్యాయాన్ । మహాపురుష ఆత్మానం
చతుర్ధా కృత్వా త్రిపాదేన పరమే వ్యోమ్ని చాసీత్ । ఇతరేణ
చతుర్థేనానిరుద్ధనారాయణేన విశ్వాన్యాసన్ । స చ
పాదనారాయణో జగత్స్రష్టుం ప్రకృతిమజనయత్ । స
సమృద్ధకాయః సన్సృష్టికర్మ న జజ్ఞివాన్ ।
సోఽనిరుద్ధనారాయణస్తస్మై సృష్టిముపాదిశత్ ।
బ్రహ్మంస్తవేంద్రియాణి యాజకాని ధ్యాత్వా కోశభూతం
దృఢం గ్రంథికలేవరం హవిర్ధ్యాత్వా మాం హవిర్భుజం
ధ్యాత్వా వసంతకాలమాజ్యం ధ్యాత్వా గ్రీష్మమిధ్మం
ధ్యాత్వా శరదృతుం రసం ధ్యాత్వైవమగ్నౌ హుత్వాంగ
స్పర్శాత్కలేవరో వజ్రం హి స్యతే । తతః స్వకార్యాన్సర్వ
ప్రాణిజీవాన్సృష్ట్వా పశ్వాద్యాః ప్రాదుర్భవిష్యంతి ।
తతః స్థావరజంగమాత్మకం జగద్భవిష్యతి । ఏతేన
జీవాత్మనో ర్యోగేన మోక్షప్రకారశ్చ కథిత ఇత్యనుసంధేయం ।
య ఇమం సృష్టియజ్ఞం జానాతి మోక్షప్రకారం చ సర్వమాయురేతి ॥ ॥ 1 ॥

ఏకో దేవో బహుధా నివిష్ట అజాయమానో బహుధా విజాయతే ।
తమే తమగ్నిరిత్యధ్వర్యవ ఉపాసతే । యజురిత్యేష హీదం
సర్వం యునక్తి । సామేతి ఛందోగాః । ఏతస్మిన్హీదం సర్వం
ప్రతిష్ఠితం । విషమితి సర్పాః । సర్ప ఇతి సర్పవిదః ।
ఊర్గితి దేవాః । రయిరితి మనుష్యాః । మాయేత్యసురాః ।
స్వధేతి పితరః । దేవజన ఇతి దేవజనవిదః । రూపమితి గంధర్వాః ।

గంధర్వ ఇతి అప్సరసః । తం యథాయథోపాసతే తథైవ భవతి ।
తస్మాద్బ్రాహ్మణః పురుషరూపం పరంబ్రహ్మైవాహమితి
భావయేత్ । తద్రూపో భవతి । య ఏవం వేద ॥ ॥ 2 ॥

తద్బ్రహ్మ తాపత్రయాతీతం షట్కోశవినిర్ముక్తం షడూర్మివర్జితం
పంచకోశాతీతం షడ్భావవికారశూన్యమేవమాది
సర్వవిలక్షణం భవతి । తాపత్రయం త్వాధ్యాత్మికాధిభౌతి
కాధిదైవికం కర్తృకర్మకార్యజ్ఞాతృజ్ఞానజ్ఞేయ
భోక్తృభోగభోగ్యమితి త్రివిధం । త్వఙ్మాంసశోణితాస్థి
స్నాయుమజ్జాః షట్కోశాః । కామక్రోధలోభమోహమద
మాత్సర్యమిత్యరిషడ్వర్గః । అన్నమయ ప్రాణమయ మనోమయ
విజ్ఞానమయానందమయా ఇతి పంచకోశాః ।
ప్రియాత్మజనన వర్ధన పరిణామక్షయనాశాః షడ్భావాః ।
అశనాయా పిపాసా శోక మోహ జరామరణానీతి షడూర్మయః ।
కులగోత్రజాతివర్ణాశ్రమరూపాణి షడ్ భ్రమాః ।
ఏతద్యోగేన పరమపురుషో జీవో భవతి నాన్యః ।
య ఏతదుపనిషదం నిత్యమధీతే సోఽగ్నిపూతో భవతి । స వాయుపూతో
భవతి । స ఆదిత్యపూతో భవతి । అరోగీ భవతి । శ్రీమాంశ్చ భవతి ।
పుత్రపౌత్రాదిభిః సమృద్ధో భవతి । విద్వాంశ్చ భవతి ।
మహాపాతకాత్పూతో భవతి । సురాపానాత్పూతో భవతి ।
అగమ్యాగమనాత్పూతో భవతి । మాతృగమనాత్పూతో భవతి ।
దుహితృస్నుషాభిగమనాత్పూతో భవతి । స్వర్ణస్తేయాత్పూతో భవతి ।
వేదిజన్మహానాత్పూతో భవతి । గురోరశుశ్రూషణాత్పూతో భవతి ।

అయాజ్య యాజనాత్పూతో భవతి । అభక్ష్యభక్షణాత్పూతో భవతి ।
ఉగ్రప్రతిగ్రహాత్పూతో భవతి । పరదారగమనాత్పూతో భవతి ।
కామ క్రోధ లోభ మోహేర్ష్యాదిభిరబాధితో భవతి । సర్వేభ్యః
పాపేభ్యో ముక్తో భవతి । ఇహజన్మని పురుషో భవతి తస్మాదేత
త్పురుషసూక్తార్థ మతిరహస్యం రాజగుహ్యం దేవగుహ్యం గుహ్యాదపి
గుహ్యతరం నాదీక్షితాయోపదిశేత్ ।
నానూచానాయ । నాయజ్ఞశీలాయ । నావైష్ణవాయ ।
నాయోగినే । న బహుభాషిణే । నాప్రియవాదినే ।
నాసంవత్సరవేదినే । నాతుష్టాయ । నానధీతవేదాయోపదిశేత్ ।
గురురప్యేవం విచ్ఛుచౌ దేశే పుణ్యనక్షత్రే
ప్రాణానాయమ్య పురుషం ధ్యాయన్నుపసన్నాయ
శిష్యాయ దక్షిణకర్ణే పురుషసూక్తార్థ ముపదిశే ద్విద్వాన్।
న బహుశో వదేత్ । యాతయామో భవతి । అసకృత్కర్ణ ముపదిశేత్।
ఏతత్కుర్వాణోఽధ్యేతాధ్యాపకశ్చ ఇహ జన్మని పురుషో భవతి ॥ 3 ॥

॥ ఇత్యుపనిషత్ ॥

ఓం వాఙ్ మే మనసీతి ప్రతిష్ఠితా
మనో మే వాచి ప్రతిష్ఠితమావిరావీర్మ ఏధి ॥
వేదస్య మ ఆణీస్థః । శ్రుతం మే మా ప్రహాసీరనేనాధీతే
నాహోరాత్రాన్సందధామ్యృతం వదిష్యామి సత్యం వదిష్యామి ॥
తన్మామవతు తద్వక్తారమవతు అవతు మామవతు వక్తారమవతు వక్తారం ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి ముద్గలోపనిషత్సమాప్తః**